విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో తొలిసారిగా 41,436 కోట్ల, 29 లక్షల రూపాయలతో వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకా ర, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ ప్రసంగం ముగింపులో "రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు వ్యవసాయ శాఖ మంత్రిగా చోటు కల్పించి, అసెంబ్లీలో తొలిసారి వ్యవసాయ శాఖ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞత తెలియ జేస్తున్నాను" అని మంత్రి పేర్కొన్నారు.

దామా అంకయ్య ను పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా సమితి సీపీఐ కార్యదర్శి దామా అంకయ్య ఇటీవల అనారోగ్యానికి గుర వడంతో చెన్నైలో శస్త్ర చికిత్స చేయిం చుకు న్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆయన కావలిలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసు కుంటున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ బుధవారం రాత్రి కావలిలోని దామ అంకయ్య ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి పై విచారించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుగా ఉందని త్వరలో ఆయన తిరిగి పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారని రామకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కావలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంకయ్య పాల్గొన్నారు.

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సంద ర్భం గా వైసిపి జిల్లా కార్యా లయం లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యు లు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయా డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు మొ యిళ్ల గౌరి ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ లు మూలే విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి బొబ్బల శ్రీనివాస యాదవ్ అవినాష్ పార్టీ సీనియర్ నాయకులు ఎంబేటీ ఏసు నాయుడులేబూరు పరమేశ్వర్ రెడ్డి హరిబాబు యాదవ్ ,పవన్ కుమార్‌రెడ్డి కాకుపల్లి సునీల్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొ న్నారు.

ఆటో బోల్తా -ఇద్దరి గాయాలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలం చందలూరుపాడు సమీపంలో ఆటో అదుపుతప్పి నక్కల వాగులో పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. పోలీసుల, బాధితుల కథనం మేరకు హ సనాపురం నుంచి ఏ ఎస్ పేటకు ఆటో వస్తుండగా ఏఎస్పేట నుంచి హసనాపురం వైపు ద్విచక్ర వాహనం వెళుతుంది. నక్కల వాగు వద్ద ఆటో బైక్ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఆటో వాగులో పడింది. ఆటో లో ప్రయాణిస్తున్న మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. అదే విధంగా బైకుల వెళుతున్న వారికి సైతం గాయాలు కావడంతో 108 లో వైద్యశాలకు తరలించారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉత్తరాది మఠంలో నేడు కుంభాభిషేక మహోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలోని శ్రీ ఉత్తరాది మఠంలో ఈనెల 17న శ్రీ ఆంజనేయస్వామి పున: ప్రతిష్ట కార్యక్రమంతో పాటు మహా కుంభాభిషేక మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సత్యాత్మతీర్థ స్వామి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ఉత్తరాది మఠంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహో త్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. కుంభా భిషేకంలో భాగంగా నాగ ప్రతిష్ఠ, గణపతి ప్రతిష్ఠ, ధన్వంతరి ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరాది మఠంకు చెందిన స్వాములు బీమసేనాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పులి కుటుంబాన్ని పరామర్శించిన చేజర్ల

విశాలాంధ్ర -నెల్లూరు: కోవూరు పట్టణంకు చెందిన పులిమి చంద్ర శేఖర్ రావు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వ ర్లు రెడ్డి బుధవారం కుటుంబం సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మారు బోయిని వెంకటేశ్వర్లు, ఇంటూరు విజయ్, మురళి, సూర్య, వెంకటేష్ రాము ఉన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర-కందుకూరు: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ 58 రోజులు నిరాహార దీక్ష తీసి ప్రాణ త్యాగం తెలుగు ప్రజల మనస్సులలో స్థిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడిన మొదటి రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం. ఈ మహనీయుని ఈరోజు స్మరించుకోవడం మన గురుతర బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయే తర సిబ్బంది కొని యాడారు.విద్యార్థులు పాఠశాల సిబ్బంది జోహార్లు అర్పించారు.

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: న్యూఢిల్లీలో ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం పార్లమెం ట్ భవనంలో జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో కమిటీ చైర్మన్ సత్యపాల్ పార్లమెంట్ సభ్యులు బాలశౌరి, శ్యాం సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా విద్యుత్ తీగలు

సమస్యకు పరిష్కారం చూపిన కార్పొరేటర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గం 41 డివిజన్ పరిధిలోని మహేశ్వరి నగర్ లో విద్యుత్ తీగలు ప్రమాద భరితంగా తయారయ్యాయి. రోడ్డు ఇరువైపులా ఉన్న స్తంభాల నుంచి తీగల కిందకు వేలాడుతున్నాయి. ఈ సమస్య ఆ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి దృష్టికి వెళ్ళింది. దీంతో ఆమె స్పందించి గురువారం పరమేశ్వరి నగర్ కు చేరుకున్నారు. విద్యుత్ తీగల సమస్యను రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తీసుకువెళ్లారు. ఆదాల సహకారంతో సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి ఏ ఈ ఉదయ్ కుమార్ ను పరమేశ్వరి నగర్ కు పంపారు. కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి తో ఏ ఈ ఉదయ్ కుమార్ చర్చించి శుక్రవారం నుంచి విద్యుత్ తీగలు సరి చేసే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మూడు రోజుల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ తీగల సమస్య పరిష్కరించేందుకు కృషిచేసిన కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి కి పరమేశ్వరి నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ విజయలక్ష్మి వెంట ఉప్పాల మధు, కువ్వాకొల్లు బాబ్జి, వీరాచారి, వేణు, బాబి, సూరి, ఏడుకొండలు తదితరులున్నారు.

కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొడవలూరు: మండల పరిధిలోని నార్త్ రాజుపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఛైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు 2023 నూతన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి కుమార్ బాబు, డైరెక్టర్ జ్యోతి చంద్రమౌళి పాల్గొన్నారు.

బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు తగ్గింపు అన్యాయం

- ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ డేగా మహేష్

విశాలాంధ్ర- కొండాపురం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 10.6 శాతం మాత్రమే నిధులు కేటాయించిందని,ఇవి విద్యారంగ అభివృద్ధికి ఏ మాత్రం సరిపోవని యస్‌టీయు రాష్ట్ర కౌన్సిలర్ డేగా మహేష్ విమర్శించారు. విద్యార్థుల సంఖ్య పెరిగిందని చెపుతూ అమ్మఒడికి ఒక్క రూపాయి కూడా అదనపు కేటాయింపులు చేయకుండా రూ.6,500 కోట్లతోనే సరిపెట్టిందని, నాడు-నేడుకి గత సంవత్సరంలానే రూ.3500కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా అదనపు తరగతి గదులు ఎలా పూర్తి అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా కానుకకు రూ.560 కోట్లు మాత్రమే అని, ఉన్నత విద్యారంగానికి సంబంధించి ఈ బడ్జెట్ లో 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటా యించాలని ,కొఠారి కమిషన్ సూచించినట్లు కేటాయింపులు చేస్తుంటే బావుండేది అని తెలిపారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర -లింగసముద్రం: మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా ఎమ్మార్వో సుధాకర్ నిర్వహించారు . తహశీల్దార్ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన మేలుని కొనియాడారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నార. ఎంతో మంది మహాను భావుల సమిష్టి ఫలితమే ఈ ఆంధ్ర రాష్ట్ర అవతరణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ ఐ, హనుమాయమ్మ, విఆర్వోలు, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: వైసీపీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఎస్ కె. రఫీ, సర్పంచ్ ఆవుల మాధవరావు, జనార్ధన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, పబ్బిశెట్టి శివ, మురారి శెట్టి శ్రీకాంత్, చక్కా వెంకట కేశవరావు, అల్లూరయ్య, స్వామి, వెంకటేశ్వర్లు, పాశం కొండయ్య, ఇంటూరి హరిబాబు, ఇంటూరి మాధవరావు, పాశం కొండయ్య, రహీం, గేరా మనోహర్, నగల్ల నారయ్య, చనమాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 123వ జయంతిని కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యా లయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, పెద్ద బజారులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలవేసి నివాళు లర్పించారు. తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్ర సాధనలో, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదదుగు వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి మోదడుగు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వెల్లంపల్లి నాగేశ్వరరావు, పట్టణ కమిటీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ రావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చుండూరి శ్రీను, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు మణికే మాల్యాద్రి, బైరపునేని రమణయ్య, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, గుమ్మా శివ, కొత్తకోట మహేష్, ముప్పాళ్ళ శ్రీనివాసులు, పిడికిటి లక్ష్మి, అశ్విని పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో: కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అమరజీవి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ , మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయంలో: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భముగా చిత్రపటానికి పూలమాలలు వేసి తహశీల్దార్ డి.సీతారామయ్య , సిబ్బందితో కలిసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయ న మట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అవ త రణకు ఆయ న చేసిన త్యాగం మరవలేమ న్నారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీనీ తనిఖీ చేసిన జిసిడిఓ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలం గండువారిపల్లె సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ను జి సి డి వో మమత గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ల అటెండెన్స్ మధ్యాహ్న భోజనం ,వంటగది, రికార్డులను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయిని లతో మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థినీలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కిల్స్ లో శిక్షణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల లోని ఫైనల్ ఇయర్ విద్యార్థులకు విజయ వాడ నాంది ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఉద్యోగా నికి అవసరమైనస్కిల్స్ లో గురువారం శిక్షణ కార్యక్ర మం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ట్రైనర్ మహబూబ్ మాట్లాడుతూ నాంది ఫౌండేషన్ సధరన్ హెడ్ ఎన్. శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ప్రాజెక్ట్ లో భాగంగా ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల లో 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు రోజుకు ఆరు గంటల చొప్పున విద్యార్థులకు బేసిక్ టెక్నికల్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. ఉద్యోగ కల్పనకు ఎంతగానో ఉపయోగపడే ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులకు అందిస్తున్న కళాశాల యాజమాన్యానికి ధన్యవా దాలు తెలియజేస్తు న్నామ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, ప్లేస్ మెంట్ ఆఫీసర్ గొట్టిపాటి కొండపనాయుడు, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో అమరజీవికి ఘన నివాళి



విశాలాంధ్ర - కావలి : బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామ హుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు అమరణ నిరాహార దీక్ష చేసి అశువులు బాసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జయంతి కార్యక్రమం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మద్రాసు ప్రెసిడెన్సీలో మనం మద్రాసీయులుగా పిలవబడే వారమని, తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు రావాలని 58 రోజులు ఆమరణ దీక్ష చేసి, తెలుగు వారి కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులు పొట్టిశ్రీరాములు అని కొనియాడరు. తెలుగువారు ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించి, రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి, వారి అభివృద్ధికి కృషి చేస్తే జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజధాని పేరుతో ప్రాంతాలను విభజించి, తగాదాలు పెడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని, ఇదంతా మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను తుంగలో తొక్కటమని, వారికి వ్యతిరేకంగా పనిచేయటమేనని అన్నారు. మనం తెలుగువారమని, ఆంధ్రులమని చెప్పుకుంటున్నామంటే పొట్టిశ్రీరాములు చేసిన కృషి ఫలితమేనని, ఆయన ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ వారి త్యాగాలను స్మరించుకుంటూ జోహార్ పొట్టి శ్రీరాములు, అమర్ రహే పొట్టి శ్రీరాములు అంటూ నినాదాలు చేస్తూ అమరజీవికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కోట రమేష్, కటకం రాము, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్ పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళులు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా కందుకూరు పెద్ద బజారులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ,ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్, చక్కా వెంకట కేశవరావు,మోదదుగు వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, కనమర్లపూడి మురళి, మురారి శెట్టి వెంకట సుబ్బారావు,కొత్త వెంకటేశ్వర్లు,కందగడ్ల వెంకటే శ్వర్లు, అప్పల మధు, గుర్రం అల్లూరు అయ్యా, ఇస్కాల మధు, యాదాల శ్రీను,రవ్వ శ్రీను,ఇన్నమూరి శ్రీను,కాకుమాని ప్రవీణ్ కుమార్,గుర్రం వెంకట్రావు పాల్గొన్నారు.

పిఎండిఎస్ బహుళ ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండల పరిధిలోని రాజువారి చింతలపాలెం గ్రామంలో ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్) పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి పి.రాజేంద్ర, ఎపి సిఎన్ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య, స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాధం, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి రైతు తప్పనిసరిగా 30 రకాల నవ ధాన్యాలు చల్లికోవాలని తెలియజేశారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య మాట్లాడుతూ వరి పంట కోత కోసి ముందుగా పొలంలో ఈ నవ ధాన్యాలు చల్లటం వలన భూమి లో వేరు వ్యవస్థ బాగా వేర్పడి భూమి గుల్ల బారుతుందని, దీని వలన ప్రధాన పంటలో దిగుబడి పెరుగుతుందని తెలిపూర్. అనంతరం గ్రామంలో విద్యార్థులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిసి విజయమ్మ, వివోఏ ప్రసన్న కుమారి, కొండమ్మ, అంగన్వాడీ టీచర్ నిర్మల, ప్రాజెక్ట్ సిబ్బంది కళావతి, పున్నారావు, గౌస్ జాన్, శ్రీహరి, శ్రీను, రమేష్, మాధవ్, పురుషోత్తం, శ్రీనివాసులు, లక్ష్మీ, నాగేంద్ర, జగదీష్, మాల్యాద్రి, ప్రభాకర్, కిషోర్, మహేంద్ర, రమణమూర్తి, కిరణ్మయి పాల్గొన్నారు.

ప్రతి పట్టణానికి రెండు ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పట్టణానికి రెండు చొప్పున రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని విశ్రాంత ప్రధానో పాధ్యాయిని సి.శారద డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలోనూ ఆ తర్వాత, ప్రస్తుత ప్రభుత్వం పట్టణానికి రెండు చొప్పున ప్రభుత్వ జూనియర్ - డిగ్రీ కళాశాలలను స్థాపిస్తానని మాట ఇచ్చిందని, కానీ దాని ప్రస్తావనే లేదన్నారు. వీధికి ఒకటి చొప్పున కార్పొరేట్ - ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలు విరాజిల్లుతూ అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నా యన్నారు. కావలి పట్టణంలో జిల్లా పరిషత్ పాఠశాలను జూనియర్ కాలేజిగా మారుస్తామని ప్రస్తావనలు వచ్చాయని, పేద విద్యార్థులకు కార్పొరేట్ కాలేజీలే దిక్కా? అని ప్రశ్నించారు. ప్రస్తుత బడ్జెట్ సమా వేశాల్లో ప్రత్యేక అంశంగా రానున్న విద్యా సంవత్సరాని కల్లా ప్రభుత్వ రంగంలో జూనియర్ - డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసేవిధంగా తక్షణ నిర్ణయం తీసుకోవాలన్నారు. కావలి శాసన సభ్యులు జిల్లా పరిషత్ స్కూల్ పూర్వ విద్యార్థిగా శ్రద్ధ తీసుకుని ఒక కళా శాలను జిల్లాపరిషత్ స్కూల్లో స్థాపించేలా ముఖ్యమంత్రిని ఒప్పిస్తూ అసెంబ్లీ లో మాట్లాడి పేద విద్యార్థులకు అండగా నిలవాలన్నారు. ఇది కావలి ప్రజల చిరకాల కోరిక అని ఆమె తెలిపారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు: ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు సహకారంతో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా విప్పగుంట రోడ్డులోని మార్కెట్ యార్డు గోడ పక్కన నివాసం ఉంటున్న పేదలకు ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్), చీదెళ్ళ కృష్ణ (మణికంఠ గార్మెంట్స్), పగడాల రమేష్ పాల్గొన్నారు.

కండలేరు జలాశయ డ్యామ్ హెడ్ రెగ్యులేటర్, బీఎన్‌జి కెనాల్ సందర్శన

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం లోని కండలేరు జలా శయం (తెలుగుగంగ) డ్యామ్, హెడ్ రెగ్యు లేటర్, సత్య సాయి గంగ(బీఎన్ జి) కాలువను చెన్నైఅధికారులైన ఎం. జయకర్ జేసుదాస్ చీఫ్ ఇంజినీపర్, ముత్తయ్య ఎస్ ఈ, సుగంతి ఎస్ ఈ,తిలయ్ కాసి ఈఈ, లాల్ జూన్ సన్ ఇంజనీ రెంగ్ డైరెక్టర్, చెన్నై మెట్రో వాటర్ అధికారులు పరిశీలించారు వీరితో పాటు కండలేరు జలాశయ అధికారులు ఓబుల్ దాస్ డి ఈ సత్యవేడు, పి విజయ కు మార్ రెడ్డి ఈ ఈ నెల్లూరు సుధాకర్, డిఈ కండలేరు డ్యా మ్, కె. తి రుమలయ్య ఏఈ కండలేరు డ్యామ్ అధికారులు చెన్నై అధికారులతో డ్యామ్, హెడ్ రెగ్యులేటర్, కాలువ వెంబడి పరిశీలనలో పా ల్గొన్నారు.

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001.

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 24-7-13/1, మాగుంట లేఅవుట్, రెవిన్యూ వార్డ్ నం.24-2, నెల్లూరు-524003

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2), ఈరోజు వరకు సవరించినట్లు నిబంధన 3(1)తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 కింద నోటీసు

వాయిదాలు/వడ్డీ చెల్లింపు విఫలమైనందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ యొక్క రుణ ఖాతా నిరర్థక ఆస్తి (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడిందని ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మేము, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ గా పిలువబడే).. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం"గా పిలువబడే) యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2) కింద మా అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. [illegible] 13(2) కింద అవసరమైన ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ చేస్తున్నాము. ఈ డిమాండ్ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో, ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తాన్ని [illegible] పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చెల్లించవలసిందిగా మిమ్మల్ని పిలుపునివ్వడమైనది. [illegible] చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధనల ప్రకారం అవసరమైన చర్య/చర్యలను పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ తీసుకుంటుంది. [illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా ఆహ్వానించడమైనది. ఇంకా, పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదైనా ఇతర మార్గంలో బదిలీ చేయకుండా చట్టంలోని 13(13) కింద మిమ్మల్ని నిషేధించడమైనది.

క్ర. సం.	లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత యొక్క పేరు/చిరునామా	హామీదారు పేరు/చిరునామా	తాకట్టు పెట్టబడిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయి
1.	NHL/VJWD/1218/618418	1.శ్రీ వెంకటరావు డేగా, తండ్రి వెంకట సుబ్బయ్య డేగా, డోర్ నెం.11/54, దొర్నాలవారి వీధి, బీఈడీ కళాశాల, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ - 524001. 2. శ్రీ వెంకటరావు డేగా, తండ్రి వెంకట సుబ్బయ్య డేగా, డోర్‌నెం. 11 4 56, బీఈడీ కాలేజ్ దగ్గర, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్- 524001. 3.శ్రీమతి డేగా విజయలక్ష్మి, భర్త శ్రీ వెంకటరావు డేగా, డోర్ నెం.11/54, దొర్నాలవారి వీధి, బీఈడీ కళాశాల దగ్గర, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ - 524001., శ్రీమతి డేగా విజయలక్ష్మి, భర్త శ్రీ వెంకటరావు డేగా, డోర్ నెం.11/59, దొర్నాలవారి వీధి, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ - 524001. శ్రీమతి. డేగా విజయలక్ష్మి, భర్త శ్రీ వెంకటరావు డేగా, డోర్ నెం. 11 4 56, బీఈడీ కాలేజ్ దగ్గర, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ -524001. శ్రీ డేగా సునీల్ కుమార్, తండ్రి వెంకటరావు డేగా, డోర్‌నెం. 11/54, దొర్నాలవారి వీధి, బీఈడీ కాలేజ్ దగ్గర, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ - 524001. శ్రీ డేగా సునీల్‌కుమార్, తండ్రి వెంకటరావు డేగా, డోర్ నం.11/59, దొర్నాలవారి స్ట్రీట్, సంతపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. శ్రీ డేగా సునీల్ కుమార్, తండ్రి వెంకటరావు డేగా డోర్‌నం.11 4 56, బీఈడీ కాలేజ్ దగ్గర, ఆంధ్ర ప్రదేశ్ - 524001. డీవిఆర్ సూపర్ మార్కెట్, డోర్ నెం. 11 4 56, బీఈడీ కాలేజ్ దగ్గర, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. డీవిఆర్ టెక్స్‌టైల్స్, డోర్ నం.11 4 57, దొర్నాల వారి వీధి, సంతపేట, వార్డ్ 15, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. శ్రీ వెంకటరావు డేగా, డోర్ నెం 53, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం 12555, దొర్నాదులవారి వీధి, సంతపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001, నెల్లూరు. శ్రీ వెంకటరావు డేగా, డోర్ నెం 60, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం 1031012275, దొర్నాదులవారి వీధి, నెల్లూరు,ఆంధ్రప్రదేశ్-524001, నెల్లూరు. శ్రీ డేగా సునీల్ కుమార్, డోర్ నెం 53, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం 12555, దొర్నాదులవారి స్ట్రీట్, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ -524001, నెల్లూరు. శ్రీ డేగా సునీల్ కుమార్, డోర్ నెం 60, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం 1031012275, దొర్నాదులవారి స్ట్రీట్, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ -524001, నెల్లూరు. శ్రీమతి. డేగా విజయలక్ష్మి, డోర్ నెం 53, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం 12555, దొర్నాదులవారి స్ట్రీట్, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ -524001, నెల్లూరు. శ్రీమతి డేగావిజయలక్ష్మి డోర్ నం.60, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నం. 1031012275, దొర్నాదులవారి వీధి, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్-524001, నెల్లూరు, ఇండియా. డివిఆర్ సూపర్ మార్కెట్, డోర్ నెం 53, వార్డ్ నం 11, అసెస్‌మెంట్ నం. 12555, దొర్నాదులవారి వీధి, సంతపేట, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్-524001, నెల్లూరు. డివిఆర్ సూపర్ మార్కెట్, డోర్ నెం 60, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం.1031012275, దొర్నాలవారి వీధి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001,నెల్లూరు, డివిఆర్ టెక్స్‌టైల్స్ డోర్ నెం 53, వార్డ్ నెం.11,అసెస్‌మెంట్ నెం 12555, దొర్నాదులవారిస్ట్రీట్, సంతపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001,నెల్లూరు. డివిఆర్ టెక్స్‌టైల్స్, డోర్ నెం 60, వార్డ్ నెం 11, అసెస్‌మెంట్ నెం.1031012275, దొర్నాలవారి స్ట్రీట్, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్-524001, నెల్లూరు.	ఎన్ఏ	ఆస్తి-1. డోర్ నం.53, వార్డ్ నెం.11, అసెస్‌మెంట్ నం.12555, దొర్నాదులవారి వీధి, సంతపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001, నెల్లూరు, ఇండియా. ఆస్తి-2. వార్డ్ నెం.11, డోర్ నెం.60, అసెస్‌మెంట్ నం.1031012275, దొర్నాదుల వారివీధి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్,524001, నెల్లూరు, ఇండియా.	26-02-2023	26-02-2023 నాటికి రూ.74,01,547.15/- (డెబ్బై నాలుగుల లక్షల ఒక వెయ్యి ఐదువందల నలభై ఏడు రూపాయల పదిహేను పైసలు మాత్రమే

తేదీ: 17/03/2023, ప్రదేశము : నెల్లూరు
సం/-(అధీకృత అధికారి), పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్ తరఫున

రాష్ట్రపతి విందులో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పార్లమెంటు సభ్యుల గౌరవార్థం న్యూఢిల్లీ లో రాష్ట్రపతి భవన్ లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకి లోక్ సభ రాజ్యసభ సభ్యులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి శ్రీధన్ ఖడ్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయ సాయిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన రాజ్యసభ, లోకసభ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మాలకొండలో తలనీలాలు బహిరంగ వేలం పాట

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వేంచేసిన మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంకు సంబంధించి 01-04-2023 నుండి 31-03-2024 సంవత్స రం వరకు భక్తులచే సమర్పించు తలనీలాలు వసూలు హక్కును ఐదవ సారి నేడు శుక్రవారం ఉదయం 11గంటల నుండి మాలకొండ దేవస్థానం కొండపైన ఉన్న కళ్యాణ మండపంలో దేవస్థానం అధికారుల సమక్షంలో సీల్డు టెండర్ల బహిరంగవేలం పాట నిర్వహిస్తామని మాల కొండ దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజలకు కాకర్ల సురేష్ అండ

విశాలాంధ్ర- ఉదయగిరి: ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజలకు 'నేనున్నానని ఉదయగిరి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాల ప్రారంభించి కాకర్ల సురేష్ ప్రజలకు భరోసా ఇచ్చి ఆదుకున్నారు. వింజమూరు కేంద్రంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ స్థాయిలో సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొదటగా కిమ్స్ ఈ ఎస్ ఈ ఎల్ వైద్య సంస్థల సౌజన్యంతో వింజమూరు లో నియోజకవర్గ స్థాయిలో మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రముఖ డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం యువతి యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా వారికి డ్రైవింగ్ టైలరింగ్ బ్యూటీషన్ కోర్సులలో శిక్షణ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఆర్థిక సాయం అందించడంతో పాటు నేను న్నానని భరోసా కల్పించారు. క్రియాశీల కార్యకర్త బ్రెయిన్ స్ట్రోక్ తో అట్లూరి రాజేష్ బాధపడుతున్నాడని తెలిసి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆయనకు వైద్య నిమిత్తం 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధికి ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం 5లక్షల రూపాయలు సాయం చేశారు. కందుకూరు సభలో దురదృష్ట వశాత్తు మరణించిన ఎనిమిది మంది మృతుల కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును కలిసి తన వంతు సహాయంగా 15 లక్షలు విరాళంగా ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. జలదంకి అగ్రహారం గ్రామాల మధ్య ఉన్న రోడ్డు నిర్మాణం కోసం చారిటబుల్ ట్రస్ట్ నుంచి 2 లక్షల రూపాయలు కేటాయించారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయగిరి మండలం గండిపాలెం లోని శివాలయంలో అన్నదానం చేశారు. కలిగిరి మండలంలో కృష్ణారెడ్డి పాలెం లో పోతులూరి వీరబ్రహ్మం దేవస్థానం కాకర్ల సురేష్ దైవభక్తిని చాటుకున్నారని ప్రజలు మన్ననలు పొందారు. వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న భాను శ్రీ యేసు రాజుల లనే విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నారని కాకర్ల దృష్టికి తీసుకెళ్లగా వారికి ఆర్థిక సాయం చేసి భవిష్యత్తులో అవసరమైన సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. యువతలో స్నేహం మానసిక ఉల్లాసం పెంచేందుకు జిల్లా స్థాయిలో క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి యువకుల క్రీడలపై ఆసక్తి పెంచారు. టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మద్దతు తెలిపి నియోజక వర్గ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేశారు. కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఏ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

వీధి కుక్కల నియంత్రణకు పటిష్ట చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో వీధి కుక్కల నియంత్రణకై జంతు సంరక్షణ చట్టాలను అనుసరించి తగిన పటిష్ట చర్యలు తీసు కోవాలని కమిషనర్ హరిత ఆదేశించారు. కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్ లో ఆరోగ్య శాఖాధికారి, వెటర్నరీ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల వారీగా వీధి కుక్కల గణాంకాలను సేకరించి నివేదిక ఇవ్వాలని సూచించారు. శస్త్ర చికిత్సలు చేసిన కుక్కలకు ఇన్ఫెక్షన్ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జంతు సంరక్షురాలు ఉమాదేవి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత కొనియాడారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ హరిత పూలదండలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయన్నారు. అలాంటి మహాను భావుని స్మరించుకోవడం మన విధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర -మనుబోలు: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు అమరజీవి 122వ జయంతి వేడుకలు గురువారం మనుబోలు మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో గండవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జయం తి ఉత్సవంలో విస్తరణాధికారి డాక్టర్ పుట్టా రమణయ్య పొట్టి శ్రీరాములు అమరహే అనే నినాదాలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో రాజమ్మ, సీనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వ ర్లు , ఆఫీస్ సబార్డినేట్ మోహన్, ఎంసిఓ .దీపిక, ఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది జయకుమార్ వైసీపీ నాయకులు కుడుముల వెంకట రమణయ్య వున్నారు. తహశీల్దారు కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాల కోటమ్మ, వీఆర్వోలు సుబ్రహ్మణ్యం ,అఖిల్, భగవాన్, బుజ్జియ్య, వెంకయ్య ,శీనయ్య, చివాలయం సర్వేర్లు, సీనియర్ అసిస్టెంట్ అమీర్ భాష, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి అమరజీవి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆంధ్రులకు బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు త్యాగం చేశారన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు హరీష్, విద్యా వాలంటీర్లు వినీత, రాశి విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బిట్రగుంట: ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్రా సాధన కోసం52రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణాలను తృణ ప్రాయంగా త్యదించిన అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను గురువారం బోగోలులో ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహశీ ల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఆనాటి లక్ష్మీనారాయణ, మండల పరిష త్ అభివృద్ధి అధికారి ఆర్గోవింద రావు , విశ్వనాథరావు పేట మేజర్ పంచా యతీ కార్యాలయంలో సర్పంచ్ గందూరి మంజుల, జువ్వలదిన్నెలోని శ్రీపొట్టిశ్రీరాములు స్మారక భవనంలో మండల బిజెపి నాయకులు అమరజీవికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధనకోసం పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం నేటి తరానికి మార్గ దర్శక మన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

24న సైకిల్ ఎక్కుతున్న కోటంరెడ్డి సోదరుడు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ సేవాదళ్ విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ వైసీపి రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సైకిలెక్కబోతున్నారు. ఈనెల 24వ తేదీ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారు. వైసీపీపై తిరుగుబావుటా ఎగురవేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అవకాశం వస్తే టిడిపిలో చేరి ఆ పార్టీ ద్వారా పోటీ చేయాలని ఉందని బహిరంగంగానే ప్రకటించారు. ఈ క్రమంలో ముందుగా ఆయన సోదరుడు గిరిధర్ రెడ్డి టిడిపి తీర్థం పుచ్చు కుంటున్నారు. ఎన్నికల సమయానికి శ్రీధర్ రెడ్డి కూడా టిడిపిలో చేరనున్నారు. ఈనెల 24వ తేదీనా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భారీ కార్ల ర్యాలీతో మంగళగిరికి వెళ్లనున్నారు. కోటంరెడ్డి అనుచరులు కూడా అదే రోజు టిడిపిలో చేరనున్నారు. మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గిరిధర్ రెడ్డి పసుపు కండువా కప్పుకోనున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆయన్ను టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించనున్నారు. అయితే ఈ చేరిక కార్యక్రమంలో జిల్లాకు చెందిన టిడిపి నేతలు ఎవరెవరు హాజరవుతారో ఇంకా క్లారిటీరాలేదు.

నెల్లూరు బ్యారేజికి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి బ్యారేజీగా నామకరణం

- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి గత ఏడాది సెప్టెంబర్ 6 వ తేదీన నెల్లూరు బ్యారేజీని ప్రారంభించిన సందర్భం గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరు బ్యారేజీ కి జిల్లాకు ఎనలేని సేవలు చేసిన మాజీ మంత్రి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి బ్యారేజీగా నామకరణం చేయాలని చేసిన విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రతిపాదనలు పంపిన విషయం విదితమే.. ఈ మేరకు నెల్లూరు బ్యారేజి పేరును నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి బ్యారేజీగా మార్పు చేసి నోటిఫై చేస్తూ జీవో నెంబర్ 29 తో గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పేరు మార్పు గురించి వచ్చే ఆంధ్రప్రదేశ్ గెజిట్ సంచికలో ప్రచురిస్తామని అందులో పేర్కొన్నారు.

అక్రమ కనెక్షన్లపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: అనుమతులు లేకుండా అక్రమంగా విద్యుత్ దొంగతనంగా వాడుకుంటున్న వారిపై విద్యుత్తు విజిలెన్స్ గురువారం దాడులు నిర్వహించింది. విజిలెన్స్ ఎస్ఐ పుల్లారెడ్డి మాట్లాడుతూ తాము పంటపాలెం, ముత్తుకూరులోని కోర్టుకు నీళ్ల తరలిస్తున్న ట్యాంకర్ల విద్యుత్ కనెక్షన్లను పరిశీలించామన్నారు. మద్యమాను వద్ద అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకుని ట్యాంకర్ ద్వారా పోర్టుకు మంచి నీటిని తరలించడాన్ని కట్ చేశామన్నారు. సంబంధిత వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

జలజీవన్ మిషన్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-మర్రిపాడు: జలజీవన్ మిషన్ పథకం లో భాగంగా కుళాయి లేని ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు శ్రీకారం చుట్టాయి. దాంట్లో భాగంగా మర్రి పాడు మండల పరిధిలోని నందవరం గ్రామం లోని బొగ్గెరు నుంచి ఎస్టీ కాలనీ వరకు యంత్రాలతో 39లక్షలతో పైప్ లైన్ పనులు జరుగుతున్నాయి.శుక్రవారం (ఆర్డబ్ల్యూఎస్) ఇంజనీర్ అసిస్టెంట్ రవితేజ పనులను పరిశీలించారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడ కూడదనే ఉద్దేశంతో స్థానిక సర్పంచ్ గాలి బోయినచిన్న సుబ్బమ్మ , గాలి బోయిన రామ్మోహన్ చొరవతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

గీతామయిలో కువైట్ వాసి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కువైట్ వాసి టి.సుండుపల్లి రఫీక్ తన కుమారుడు ఆఫ్సర్ జన్మదిన వేడుకలను నెల్లూరు గీతామయి వృద్ధాశ్రమంలో జరుపు కున్నారు. మన తెలుగు సేవా సమితి అధ్యక్షుడు నాగ నవీన్ సహ కారంతో సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గీతామయి నిర్వాహకులు పాండు నేతృత్వంలో ఆఫ్సర్జన్మదిన కేకును వృద్ధుల చేత కట్ చేయించి భగవంతుని ఆశీస్సులు అందచేయాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ఎక్కడో విదేశాలలో ఉన్న రఫీక్ తెలుగు వారి మధ్య తన కుమారుడు జన్మదిన వేడుకలు చేసుకోవాలనే ఆశయం తో ప్రతి ఏడు లాగే ఇక్కడ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేసుకోవడం విశేషమన్నారు. ఆదరణ లేని వృద్ధుల మధ్య వేడుకలు నిర్వ హించుకున్న ఆఫ్సర్‌కి గీతామయి వృద్ధుల ఆశీస్సులు లభించాలని భగవం తుని కోరుతున్నట్లు నిర్వాహకులు తమ్మినేని పాండు కోరారు. ఇలాంటి అభాగ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి ప్రోత్సహిస్తున్న మన తెలుగు సేవా సమితి అధ్యక్షుడు నాగ నవీన్‌కి టీం సభ్యులు అందరికీ అభినందనలు తెలిపారు.

నగర సుందరీకరణ పనులు వేగవంతం: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర సుందరీకరణ పనులు మరింత వేగంగా చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగర సుందరీకరణ పనులలో భాగంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ కింద చేపట్టిన వివిధ నిర్మాణాలను గురువారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమైన కూడలి అయిన ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో పచ్చదనం పెంపొందించేందుకు అందమైన పూల మొక్కలను నాటి, వాటిని నిరంతరం సంరక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగరంలోని ట్రాఫిక్ ను క్రమబద్ధీ కరించేందుకు ఫ్లై ఓవర్ కింద పిల్లర్‌ల మధ్య ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. పండ్ల, పూల దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయాలు జరుపుకునేందుకు వీలుగా విశాలమైన ప్లాట్ ఫామ్స్ నిర్మిస్తున్నామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు అనిల్, మాధవి పాల్గొన్నారు.

బొగ్గు క్షేత్రాల సమీపంలో పూర్తయిన రైల్వే ప్రాజెక్టులెన్ని?

-పార్లమెంట్లో ప్రశ్నించిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బొగ్గు గనుల సమీపంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైల్వే ప్రాజెక్టులు ఎంతవరకు పూర్తయ్యాయని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం పార్లమెంట్లో ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులకు గత మూడేళ్లుగా ఏ మేరకు నిధులు కేటాయించారని కూడా అడిగారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహల్లాద జోషి గురువారం రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ దేశంలో మొత్తం 15 ప్రాజెక్టులను నిర్మించ దలిచామని తెలిపారు. అందులో మూడు పూర్తయ్యాయని, మిగతా 12 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 90 కోట్లు ఈ ప్రాజెక్టుల కోసం కేటాయించగా, 82-72 కోట్లు విడుదల చేశారని, 20 -21లో 50-23 కేటాయించగా, 45-21 విడుదల చేశారని పేర్కొన్నారు. 21-22లో 65-48 కేటాయించగా, 58-63 విడుదల చేశారని,22- 23లో 50.04కోట్లు కేటాయించగా, 40-74 కోట్ల రూపాయలు విడుదల చేశారని తెలిపారు.

ఇంటి పన్ను చెల్లించండి: ఎంపీడీవో

విశాలాంధ్ర -ఉదయగిరి: మండలం లోని అన్ని గ్రామ పరిధిలో ఉన్న ఇంటి పన్నును 100 శాతం చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధి తోడ్పడాలని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తిరుమలాపురం సచి వాలయాన్ని ఈవోపీఆర్టి మల్లికార్జున్ తో కలిసి పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ జి టి సర్వే సి ఆర్ ఆర్ యాప్ పురోగతిని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భవ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో వంద శాతం ఇంటి పనులు వసూలు వసూలు చేసి కరెంటు చార్జెస్ పూర్తిగా సి ఎఫ్ ఎం ఎఫ్ లలో బిల్లులు తయారుచేసి చెల్లించాలన్నారు. జె ఎస్ ఎస్ విధానాన్ని కొత్తగా వచ్చిన పూర్తి చేయాలి ఎస్ డబ్ల్యుపిసి షెడ్లలో సేంద్రియ ఎరువులను తయారుచేసి గ్రామ పంచాయతీకి ఆదాయం పెంచి తద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కార్యదర్శి వెంకటరమణ కు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం సచివాలయ రికార్డులు పరిశీలించారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరులోని చదలవాడ వెంకట కృష్ణయ్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీ డియెట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాం తమైన వాతావర ణంలో గురువారం ప్రారంభమ య్యా యి. ఈ సందర్భం గా డిపార్ట్మెంట్ అధికారి మునేంద్ర, చీఫ్ అధికారి సరిత మాట్లాడుతూ ఇంటర్మీడియ ట్ ద్వితీయ సంవ త్సరం విద్యార్థులు 191 మంది పరీక్షకు హాజ రు కావలసివుండ గా 188 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముగ్గు రు విద్యార్థులు గైర్హాజరయ్యారని, అందులో జనరల్ 169 మందికి గాను 168 మంది విద్యార్థులు హాజరయ్యారని,ఒకేషనల్(జిఎఫ్ టి)కోర్సు కు సంబంధించి 22 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఇంటర్మీడి యట్ పరీక్షల్లో కళాశాల ఆవరణలో ఎటువంటి అవక తవకలు జరగకుండా పోలీసుల సహకారంతో పటిష్టమైన చర్యలను తీసుకున్నామన్నారు. పరీక్షలు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని ఏర్పాట్లను చేపడుతామని వారు తెలిపారు.

తెలుగు ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు

- కలెక్టర్ చక్రధర్ బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, వారి త్యాగం మనందరికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ మన జిల్లా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పిలువబడుతోందని ఆ మహనీయుని పేరుతో మన జిల్లా పిలవబడటం, మన జిల్లా వాసులు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ ఆయన జీవిత చరిత్రలో ఎన్నో అంశాలను మనం తెలుసుకున్నామన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతాలను, ఆయన ప్రాణత్యాగం చేసిన పరిస్థితులను మనం ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాలన్నారు. సత్యం, అహిం సా వంటి మార్గాలను ఆచరిస్తూ ఎంతో మంది మహనీయులు స్వాతంత్ర్య సమరంలో ప్రాణ త్యాగం చేశారని వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతో పాటు భావి తరాలకు తెలియచేయాలన్నారు. మహాత్మా గాంధీ చూపించిన మార్గంలో అమరజీవి పోటీ శ్రీరాములు పయనించి స్వాతంత్ర్య సమరంలో ఎన్నో ఉద్యమాల్లో, కార్యక్రమాల్లో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలో చేరిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన ప్రాణత్యాగం చేసి దేశ వ్యాప్తంగా కూడా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికారన్నారు. దేశంలో 145 కోట్ల జనాభా వుండి కూడా ఎక్కడా ఎలాంటి గొడవలు లేకుండా శాంతి సౌభ్రాతృత్వం, సోదరభావంతో జీవిస్తున్నా మన్నారు. అటువంటి దేశాన్ని అందించిన మహనీ యులందరి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. ముఖ్యంగా యువత దేశం కోసం కొంతైనా త్యాగం చేసే పరిస్థితి రావా లన్నా రు. శ్రీ పొట్టి శ్రీరాములు అంకితభావం, ఉపవాస సామ ర్థ్యం చూసి శ్రీ పొట్టి శ్రీరాములు లాంటి వారు 11 మంది అనుచరులు ఉంటే కేవలం ఒక్క సంవత్సరంలోనే స్వాతంత్ర్యాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ అన్నారంటే చాలా గొప్ప విషయం అన్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించి75 సంవత్సరాలు దాటిందని, ఆస్ఫూర్తిని మర్చిపోకుండా నేటి యువత దేశం గర్వించదగ్గ పౌరులుగా సత్ప్రవర్తనతో మెలగాలని ఆకాంక్షిస్తూ అందరికీ మరొకసారి అమరజీవిపొట్టి శ్రీరాములు జయంతి శుభాకాంక్షలు తెలుపు తున్నానని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా పర్యాటక శాఖాధికారి కనక దుర్గా భవానీ,ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు నగరం లోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు మున్సిపల్ కమిషనర్ డి హరిత, నుడా చైర్మన్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, ఆర్యవైశ్య సంఘం ప్రతి నిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పొట్టి శ్రీరాములుకు ఎస్పి ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహోన్నత వ్యక్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు, ఆంధ్రుల కొసం అహర్నిశలు శ్రమించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చిరస్మరణీయులు శ్రీపొట్టిశ్రీరాము లు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుందని ఎస్పి విజయరావు అన్నారు. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తీభవించిన స్వరూపమే పొట్టిశ్రీరాములు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితంనేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని, ఇలాంటి దృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి జన్మించిన స్థలంలో మనందరం విధులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అదే స్ఫూర్తితో అంద రం విధులు నిర్వహించాలని కోరారు. శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించుకొని స్మరించుకోవాలని, ఆయన స్మృతులు, సేవలను జిల్లా పోలీసు అధికారులు స్మరించుకున్నారు. జిల్లా పోలీసు కార్యా లయంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

బోగోలులో పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని బిట్రగుం ట ప్రభుత్వ జూని యర్ కళాశాలలో బుధవా రం నుండి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బం దీ గా నిర్వహిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాలు జయలక్ష్మి తెలిపారు. గురువారం ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరానికి సంబం ధించి 141 మందికిగాను 138 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. బిట్రగుంట ఎస్సై ఆదిలక్ష్మి పర్యవేక్షణలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, పరీక్షలకు తీసుకుని రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఇంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ప్రశాంతంగా పరీక్షలు నిర్వహిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామన్నారు.

కొనసాగుతున్న బహుజనల చైతన్య రథయాత్ర

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లో మూడవరోజు ఆ ల్ ఇండియా ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో రావిగుంట పల్లి, పులిగిల్లపాడు, చెర్లోపల్లి, జోర పల్లి, మర్లపుడి, గ్రామలలో జాతీ య అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర, జాతీయ ఉపా ధ్యక్షులు వేగూరు విజయకు మార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహుజనుల చైతన్య రథయాత్రను ప్రజలు ఆదరిస్తున్నారని గ్రామాల్లో వారి సమస్యలు తెలుసుకొంటూ ముందుకు సాగుతున్నామని ప్రజలు ఆదరిస్తున్నారని దేగా రవి రాఘవేంద్ర, వేగురు విజయకుమార్ తెలిపారు. ఈ రథయాత్ర లో రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొంచెం ప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురా లు వేగూరు అరుణమ్మ, జిల్లా ఎ స్టీ మహిళా అధ్యక్షురాలు కుమారి, మండల అధ్యక్షులు కనుపూరు కోటి, మండల కార్యదర్శి శేషం నాగరాజు, మండల జనరల్ సెక్రెటరీ పాలెపు దయా కర్, రమేష్, కనుపూరు మస్తాన్, శీను వేణుగోపాల్, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్ పంపిణీ

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపా డు మండల కేంద్రం లోని కస్తూ ర్బా గాంధీ బాలికల విద్యాలయం లోని 10 వ తరగతి విద్యార్థు నులకు మర్రి పా డు గ్రంథాలయ అధికారి నారాయణరావు తన కుమారుడు 11 వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్స్ ప్రధానం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి సిడిఓ. టీ. మమత పాల్గొని మాట్లాడుతూ టెన్త్ క్లాస్ బాలికలు వచ్చే పబ్లిక్ ఎగ్జా మ్స్ కు ప్రతి ఒక్కరూ బాగా చదివి మంచి మార్కులతో పాస్ కావా లని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు. విద్యాలయ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చదువుకునే విద్యార్థునుల పట్ల మక్కువ చూపిస్తూ ప్రతి ఒక్కరు పదోవ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులై విద్యాలయం కు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షిస్తూ బహుమ తులు ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ అధికారి నారాయణ రావు, తపాలా అధికారి ఖాజరంతుల్లా, కస్తూర్బా గాంధీ విద్యాలయ పిటీ మాస్టర్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితుల కోసం.. అణగారిన వర్గాల కోసం పొట్టి శ్రీరాములు ఎన్నో పోరాటాలు చేశారు...

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'పోరాటం చేయాల్సింది కులమతాల కోసం కాదు సమాజం కోసమని ఆయన జీవితం నుంచి గ్రహించవచ్చు..పొట్టిశ్రీరాములు మరణించి 65 ఏళ్లు గడుస్తున్నా భారతరత్నను సాధించలేక పోవడం దురదృష్ట కరం..' అని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల విగ్రహానికి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం గుప్త, దర్శి హరి కృష్ణ, రాజానాయుడు, కంటే సాయి, జలదంకి సుధాకర్, మిర్చి రవి, సుబ్రహ్మణ్యం, మాదాల కొండల రావు పాల్గొన్నారు.

త్వరలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం

- జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు

విశాలాంధ్ర-మనుబోలు: త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారం భిస్తామని జిల్లా వ్యవసా య అధికారి సుధాకర్ రాజు పేర్కొన్నారు. గురువా రం ఆయన మనుబోలు లోని రైతు భరోసా కేంద్రం 2 జట్లకుండు రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లా డుతూ ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఈ క్రాప్ లో పంట సాగు చేసిన రైతుల జాబితాను సోషల్ ఆడిట్ నిమిత్తం ఉంచడం జరిగిందని, వాటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వి ఏ ఏ లకు తెలియపరిస్తే సరి చేస్తామని పేర్కొన్నారు. ఈ క్రాప్ లో పేరు నమోదు చేసుకున్న రైతులకు సున్నా వడ్డీ పంట రుణాలు మిగిలిన పథకాలకు అర్హులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వరి కోతలు ప్రారంభమైనందున అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏపిఏ నర్సోజి రావు, మండల వ్యవసాయ అధికారి జహీర్ భాషా, విఏఏలు ఉన్నారు.

విశ్వవిద్యాలయంలో అమరజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వ విద్యాల యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జన్మదిన వేడుకలు విక్రమ సింహపురి యూనివర్సిటీ పొట్టి శ్రీరాములు భవన్ లో శ్రీరాములు 68వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సుందరవల్లి , విశ్వ విద్యాలయ సచివులు ఆచార్య రామచంద్ర రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉపకులపతి సుందరవల్లి మాట్లాడుతూ తెలుగువారి కంటూ ప్రత్యేక రాష్ట్రం ఉండాలని పోరాడి తన ప్రాణాలను త్యాగం చేసినటువంటి మహనీయుడని, సమాజంలో పలు అంశాలలో సంస్కరణలు తీసుకొచ్చిన మేధావిని అలాంటి వ్యక్తి మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు ఆటో బయోగ్రఫీని విద్యార్థులకు వీడియో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యానంద్ కుమార్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్లం ఉదయ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్యా ప్రభాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తైక్వాండోలో నెల్లూరు చిచ్చరపిడుగుల ప్రతిభ

పలువురు అభినందనలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరే షన్: ఇటీవల విశాఖపట్నం ఎలమంచిలి ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి తైక్వాండో క్యాడిట్ సబ్ జూనియర్ పోటీలు జరిగాయి. ఈ పోటీలు సత్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో నెల్లూరు చిచ్చర పిడుగులు తమ ప్రతిభ కనబరిచారు. నగరంలోని వేదయపాలెం కు చెందిన ఎండి మదిహా, ఎండి సల్మా, ఎం రాగ సుధా, ఎం గ్రీశాంత్ రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభ కనబరిచి వెండి, రజక పతకాలు సాధించారు. వీరు లక్ష్మీనారాయణ వద్ద శిక్షణ పొందారు. వీరిని వేదయపాలెంలోని మున్సిపల్ పార్కులో గురువారం యువ న్యాయ వాది, జాతీయ సేవా అవార్డు ఇర్ల వెంకటరమణయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాలికలు విద్య తో పాటు ఆత్మ రక్షణ కొరకు తైక్వాండో లాంటి యుద్ధ విద్యలలో కూడా శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ లక్ష్మీనారాయణ, తైక్వాండో లో ప్రతిభ కనబరిచిన బాలికలు మదిహా, సల్మా తండ్రి ఇషాక్ పాల్గొన్నారు.